తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి



రుద్రారంలో పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త యమున

ధారూరు, జనవరి 25 : రైతులు సాగు చేసిన పంటలకు సోకే తెగుళ్ల నివారణకు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త యమున సూచించారు. గురువారం వ్యవసాయ విశ్వవిద్యాలయం తాండూరు శాఖ ఆధ్వర్యంలో యమునతో పాటు ఏఈవో సంజీవ్ రాథోడ్ మండలంలోని గట్టేపల్లి, రుద్రారం, అవుసుపల్లి గ్రామాల్లో వేరుశనగ, వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరికి అగ్గితెగులు సోకే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన మందులను వాడాలని సూచించారు. అలాగే వేరుశనగ ఊడలు దిగే దశ నుంచి కోత దశలో ఉందని, ఈ సమయంలో ఎకరానికి 200 కిలోల జిప్సంను మొక్క మొదళ్ల దగ్గర వేసి మట్టిని ఎగదోయాలన్నారు. కాయ అభివృద్ధి చెందే దశలో ఆకుమచ్చ తెగులు వచ్చే అవకాశం ఉందని, నివారణకు అధికారుల సూచించిన మందులను వాడాలన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

ఇందూరు జడ్పీహెచ్ఎస్‌కు మైక్‌సెట్, సౌండ్ సిస్టమ్‌ను పూర్వవిద్యార్థులతో కలిసి అందజేస్తున్న మాజీ సర్పంచ్ నర్సింహులు

పెద్దేముల్, జనవరి 25 : పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, దాతలు కూడా సహకరించాలని హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సింహులు అన్నారు. గురువారం ఇందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువ చేసే మైక్‌సెట్, సౌండ్ సిస్టమ్‌ను తోటి పూర్వవిద్యార్థులతో కలిసి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, అంబదాస్, సంగమేశ్వర్, నాయకులు లొంకరాములు, బాలు, దేవ్‌సింగ్, విజయకాంత్, నరేశ్ గౌడ్, నవీన్, సంజు తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే నవసమాజ నిర్మాణం

◆ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ◆ ఊరూరా ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం ◆ ర్యాలీలు, ప్రతిజ్ఞలు ◆ పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్, జనవరి 25 : ఓటుహక్కు మనందరి బాధ్యత అని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, 'కడా' ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో విద్యార్థులతో కలిసి అధికారులు నిర్వహించిన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కూరగాయల మార్కెట్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఓటరు నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వృద్ధ ఓటర్లు, కొత్తగా ఓటు హక్కును పొందిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును పొంది ఉండాలన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మంచి నవ సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో పాండు, ఎంఈవో రాంరెడ్డి, సీఐ రాములు, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి. డిప్యూటీ తహసీల్దార్లు సురేశ్‌కుమార్, శివకుమార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తాండూరు: ఓటర్ డే ను పురస్కరించుకొని విద్యాలయాల్లో మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అధికారులు, నేతలు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా స్వామ్యా నికి ఓటు పునాది వంటిదని, ఓటర్లు చైతన్యవంతులై ఉండాలన్నారు.

బొంరాస్‌పేట: ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, మంచి చేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ రవిచారి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ఉన్నత పాఠశాల నుంచి భూలక్ష్మీ దేవాలయం చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ పౌరులుగా ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతూ ప్రతి ఎన్నికల్లో ఒత్తిడులకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం హరిలాల్, పీడీ పాపిరెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దోమ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు విద్యార్థులకు, ఓటర్లకు ఓటు

దోమ: సీనియర్ ఓటర్లకు సన్మానం

కొడంగల్: మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ప్రాముఖ్యతను వివరిం చారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఆర్ఐ సుదర్శన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్: సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని డిప్యూటీ తహసీల్దార్ మహేశ్, ఆర్ఐ రాజూరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవంలో

పెద్దేముల్: విజేతలకు బహుమతుల ప్రదానం

భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గులు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకు ముందు అవగాహన ర్యాలీని నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులందరూ ఓట హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రెరియన్ కృష్ణయ్య, అధ్యాపకులు అన్వర్, అనిల్, జమీల్, శ్రీను, నర్సింహులు, ప్రభాకర్ రెడ్డి, స్వప్న, స్రవంతి, యాదమ్మ, సునీత, మాధవరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: జాతీయ ఓటరు దినోత్సవాన్ని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయరాం మాట్లాడుతూ ఓటు హక్కుతోనే మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం కలుగుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని గుర్తుజేశారు. అనంతరం మండలంలో అత్యధికసార్లు ఓటు హక్కును వినియోగించుకున్న వ్యక్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రజితారాణి, సుశీల్‌కుమార్, మోహన్, బీఎల్‌వోలు, పంచాయతీ సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్పల్లి: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని తహసీల్దార్ గణేశ్ అన్నారు. మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహ సీల్దార్ కార్యాలయ ఆవరణలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విద్యాసాగర్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, పం చాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఆర్ఐలు మాధవరెడ్డి, దశరథ్, సిబ్బంది గోపాల్, శివ,

తాండూరు: విద్యార్థుల ర్యాలీ

పాపయ్య, శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి టౌన్: ఓటు ఎంతో విలువైనదని ఆర్డీవో విజయకుమారి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురు వారం పరిగిలో సీనియర్ సిటిజన్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు.

కులకచర్ల : చౌడాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులను తహసీల్దార్ ప్రభు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ లింగయ్య, సర్పంచ్ కొత్త రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు తావుర్యానాయక్, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిగిటౌన్: సీనియర్ సిటిజన్లను సన్మానం

తాండూరు సీఐగా సంతోష్‌కుమార్

ఎస్పీ కోటిరెడ్డితో సీఐ సంతోష్‌కుమార్

తాండూరు, జనవరి 25: తాండూరు పట్టణ సీఐగా సంతోష్‌కుమార్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు పనిచేసిన సీఐ రాజేందర్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. రెండున్నర సంవత్సరాల పాటు సీఐ రాజేందర్‌రెడ్డి విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్‌కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తామన్నారు. అన్యాయం, అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతతో విధులు నిర్వర్తిస్తామన్నారు. స్థానిక నేతలు, అధికారులు, ప్రజల సహకారం తీసుకుంటామన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని కలిశారు.

ఎంపీవోగా బాధ్యతల స్వీకరణ



మర్పల్లి, జనవరి 25:మర్పల్లి ఎంపీవోగా సుశీల్ కుమార్ గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు ఇక్కడ పనిచేసిన మహేశ్ కుమార్ బొంరాస్‌పేటకు బదిలీపై వెళ్లగా సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సుశీల్ కుమార్ మర్పల్లికి బదిలీపై వచ్చారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేవెళ్ల రూరల్, జనవరి 25 : చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలో రూ.8 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కాసుల రమేశ్ గౌడ్ పంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి సభ్యులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, మున్ముందు మరింత అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల, జనవరి 25 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వో దేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లెమోనిగూడలో కార్డెన్ సెర్చ్

పరిగి టౌన్, జనవరి 25 : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం రాత్రి పరిగి మున్సిపల్ పరిధిలోని మల్లెమోనిగూడలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించి తీసుకెళ్లాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ వెంకట్రామయ్య, ఎస్సైలు. పోలీసులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ

శ్రీరామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కులకచర్ల, జనవరి 25 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల శివనామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రతి పౌర్ణమికి రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నర్సింహ్మారెడ్డి తెలిపారు. గిరిప్రదక్షిణ అనంతరం గతంలో కరసేవకు అయోధ్యవెళ్లిన భక్తులను హిందూఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాణించారు.

నేడు రక్తదాన శిబిరం..

కొడంగల్, జనవరి 25: పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని ఓంప్రకాష్ లాహోటీ నివాసంలో జియోలైఫ్ ఫౌండేషన్, బాధ్యతా స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఆసక్తి గల దాతలు శిబిరంలో పాల్గొనాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మంచాల, జనవరి 25: మంచాల మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ గురువారం మంచాల జడ్పీటీసీ మర్రి నిత్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు అజ్మత్‌ఖాన్, బాలునాయక్, సుగంధ పాల్గొన్నారు.

నేటి నుంచి శిల్పారామంలో

నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

కొండాపూర్, జనవరి 25 : మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం నుంచి నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో గాంధీ బుణాకర్ మేళ ప్రారంభం కానున్నట్లు శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు తెలిపారు. డెవలప్మెంట్ ఆఫ్ కమిషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి చేనేత హస్తకళా, ఖాదీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు మేళా కొనసాగుతుందని శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కులకచర్ల, జనవరి 25: మండల పరిధిలోని అంతారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీమ మాసయ్య కుటుంబానికి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 9600 లు ఆర్థిక సాయం అందించినట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈట శివరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు బోయిని బచ్చయ్య, ఉపసర్పంచ్ గోపాల్, గ్రామ పెద్దలు నారాయణ, మొగులయ్య, సాయన్న, మచ్చసహకార సంఘం అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు మాసయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ చంద్రమౌళి, వార్డు సభ్యుడు శంకర్, కావలి రాంచంద్రయ్య, బోయిని తిరుపతి, రాములు పాల్గొన్నారు.

జెండా వందనానికి ముస్తాబు

పూర్యానాయక్‌తండా పాఠశాలల్లో తోరణాలు సిద్ధం చేస్తున్న విద్యార్థులు

బొంరాస్‌పేట, జనవరి 25 : శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు ముస్తాబు య్యాయి. పాఠశాలల్లో విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది రంగు రంగుల కాగితాలతో,మామిడాకు తోరణాలతో తరగతి గదులు, కార్యాలయాలను అలంకరించారు. జెండా వందనం రోజు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు రిహార్సల్ చేశారు.